మనం
కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్
శనివారం | 1 | ఏప్రిల్ | 2023 | పేజీలు : 8


## వైభవంగా సకల గుణాభిరాముని పట్టాభిషేకం

- శ్రీరామ నామస్మరణతో మారుమోగిన ఇల్లందకుంట

- 108 స్వర్ణ పుష్పాలతో సీతారాములకు పుష్పాలంకరణ సేవ



7 లో

### కరీంనగర్ జిల్లాలోని మూడు గ్రామ పంచాయతీలకు

# రాష్ట్ర ఉత్తమ అవార్డులు

- ఉత్తమ గ్రామపంచాయతీలుగా తిమ్మాపూర్, పర్లపల్లి, వెలిచాల
- రాష్ట్ర అవార్డు పొందిన గ్రామాలకు రూ.20 లక్షలు,
- జిల్లా ఉత్తమ గ్రామ పంచాయితీలకు రూ.10 లక్షలు
- రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి తారక రామారావు



కరీంనగర్ బ్యూరో, మార్చి 31 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని తిమ్మాపూర్, పర్లపల్లి, రామడుగు మండలంలోని వెలిశాల గ్రామ పంచాయతీలకు రాష్ట్ర ఉత్తమ పంచాయతీ అవార్డులు లభించాయి. శుక్రవారం హైదరాబాద్ లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో నిర్వహించిన జాతీయ పంచాయతీ అవార్డు ప్రధానోత్సవం 2021-22 దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయితి సతత్ వికాస్ రాష్ట్ర పురస్కార్ అవార్డుల ప్రధానోత్సవం సందర్భంగా రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, రాష్ట్ర పంచాయతీ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి సి.మల్లారెడ్డిల చేతుల మీదుగా అవార్డులను అందించారు. తిమ్మాపూర్ సర్పంచ్ దుండ్రా నీలమ్మ, పంచాయతీ కార్యదర్శి కోరుకంటి మహేందర్ రావు, పర్లపల్లి సర్పంచ్ మాదాడి భారతి, పంచాయతీ కార్యదర్శి పద్మావతి, వెలిశాల సర్పంచ్ వీర్ల సరోజన, పంచాయతీ కార్యదర్శి బండారి అరుణ్ కుమార్‌లకు అవార్డులను ప్రదానం చేసి మెమెంటో, సర్టిఫికెట్ శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అవార్డు పొందిన గ్రామాలకు 20 లక్షల రూపాయలు, జిల్లా ఉత్తమ గ్రామ పంచాయతీలకు 10 లక్షల రూపాయల చొప్పున నగదు బహుమతిని అందించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కార్పొరేషన్ చైర్ పర్సన్ సర్దార్ రవీందర్ సింగ్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, జెడ్పి సీఈఓ ప్రియాంక, జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య, డిఆర్‌డిఓ శ్రీలత, ఎంపీడీవో జగన్మోహన్ రెడ్డి జిల్లా స్థాయి అవార్డులు పొందిన 16 గ్రామపంచాయతీల సర్పంచులు పాల్గొన్నారు.

## ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేయాలి

### ప్రెస్ క్లబ్ ను ప్రారంభించిన మంత్రి కొప్పుల ఈశ్వర్



వెల్గటూర్, మార్చి 31(మనం న్యూస్): ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పాత్రికేయులు పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని రాజారాంపల్లి గ్రామంలో ఎండపల్లి ప్రెస్ క్లబ్ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంత్రి కొప్పుల ఈశ్వర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రికి మిగతా 2లో..

## కరీంనగర్‌లో దేశంలోనే తొలి బిసి వ్యవసాయ మహిళా కళాశాల

- ఈ విద్యాసంవత్సరం నుంచే తరగతులు ప్రారంభం
- మంత్రి గంగుల కమలాకర్



కరీంనగర్ బ్యూరో, మార్చి 31 (మనం న్యూస్): దేశంలోనే తొలి బిసి వ్యవసాయ మహిళా కళాశాలను కరీంనగర్‌లో ఏర్పాటు చేయనున్నట్లు, ముఖ్యమంత్రి కెసిఆర్ దీవెనలతో ఈ విద్యాసంవత్సరం నుండి తరగతులను ప్రారంభించనున్నట్లు బిసి సంక్షేమం, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. శుక్రవారం కరీంనగర్ రూరల్ మండలం ముగ్ధుంపూర్‌లో మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ బ్యాక్ వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఉమెన్స్ బీఎస్సీ అగ్రికల్చర్ కాలేజీ కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను ఆయన భూమి పూజ చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముగ్ధుంపూర్ లో నిర్మించే వ్యవసాయ కళాశాల కోసం మొత్తం 75 ఎకరాల భూమి కావాల్సిఉండగా ప్రస్తుతం 45 ఎకరాల భూమిని కేటాయించినట్లు, మరో 30 ఎకరాల భూమిని త్వరలోనే కేటాయించనున్నట్లు చెప్పారు. గతంలో ఇక్కడి విద్యార్థులు వ్యవసాయ విద్య నేర్చుకోవాలంటే ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సిన పరిస్థితులు ఉండేవని, ఈ చదువు చదువుకోవాలంటే 25 లక్షల రూపాయలు వెచ్చించాల్సి ఉండేదన్నారు. కానీ బిసి బిడ్డలపై ఈ ఆర్థిక భారం పడకుండా కెసిఆర్ ఇక్కడే ఉచితంగా వ్యవసాయ విద్యను అందిస్తున్నారన్నారు. కరీంనగర్ వ్యవసాయ విద్యాలయం కేవలం మహిళలకు మాత్రమే ప్రవేశాలు ఉంటాయని, ఇందులో 80 శాతం బిసి మహిళలకు మిగతా 20 శాతం ఇతరులకు కేటాయించనున్నట్లు తెలిపారు. కరీంనగర్ వ్యవసాయ కాలేజీలో నోటిఫికేషన్ ఇచ్చిన గంటలోపే సీట్లన్నీ భర్తీ అయ్యాయని, ఈ వ్యవసాయ కళాశాల ప్రస్తుతం ఎల్ఎండిలోని తాత్కాలిక భవనంలో కొనసాగుతుందని, ప్రస్తుతం కాంపౌండ్ వాల్ నిర్మాణం కోసం కోటి 30 లక్షల రూపాయల నిధులను కేటాయిడం జరిగిందని, ఈ ఏప్రిల్ మాసాంతం వరకు 27 కోట్లతో వ్యవసాయ కళాశాల భవన నిర్మాణ పనులను ప్రారంభించనున్నట్లు మంత్రి చెప్పారు. ఈ కళాశాల పనులు పూర్తయి అందుబాటులోకి వస్తే ముగ్ధుంపూర్ తో పాటు చుట్టుపక్కల నాలుగు గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, సంవత్సర కాలములో పూర్తిచేసి ఇక్కడే తరగతులు, హాస్టల్ ప్రారంభించనున్నట్లు చెప్పారు.

## ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు

### అందుకున్న తిమ్మాపూర్ సర్పంచ్



తిమ్మాపూర్, మార్చి 31 (మనం న్యూస్): రాష్ట్ర స్థాయి ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డులు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి సంస్థలకు ఉత్తమ అవార్డులను ఇటీవల రాష్ట ప్రభుత్వం ప్రకటించింది. ఈ నేపథ్యం లో శుక్రవారం హైదరాబాద్‌లోని రాజేంద్ర నగర్ వ్యవసాయ విశ్వ విద్యాల యం ఆడిటోరియం లో జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన మున్సిపల్, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్, ంచాయతీరాజ్, గ్రామీణా భివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాక ర్రావుల చేతు ల మీదుగా క్లీన్ అండ్ గ్రీన్, ఉత్తమ గ్రామపంచాయతీ అ వార్డును కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ దుండ్ర నీలమ్మ-రాజయ్య అందుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తిమ్మాపూర్ గ్రామపంచాయతీకి ఉత్తమ అవార్డు రావడం గర్వకా రణ మని, ఇదే స్ఫూర్తితో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు.

## ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేయాలి

మొదటి పేజీ తరువాయి..

వెల్గటూర్ ప్రెస్ క్లబ్ అద్యక్షులు నక్క లక్ష్మన్ యాదవ్, ఎండపల్లి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నల్లాల కుమార్ లు పుష్పగుచ్చంతో ఘన స్వాగతం పలుకగా మంత్రి రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పాత్రికేయులు పనిచేయాలని ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా ప్రజల పక్షాన వారధిగా మీడియా ప్రతినిధులు ఉంటారని, పాత్రికేయ వృత్తికత్తిమీ దసాములాంటిదని అన్నారు.ఈ కార్యక్రమంలో పాత్రికేయులు బండి శ్రీధర్, బాలసాని శ్రావణ్ కుమార్, గౌరీ ప్రభాకర్, ఉప్పు రమేష్, తోడేటి మల్లేశం,భరత్, చిలుక సతీష్, బొడ్డు రాజేశం, పోడేటి శ్రీకాంత్, చుంచు మల్లేశం,తాళ్ల పెల్లి సాగర్, జూపాక కిరణ్, మహేందర్,ఎంపీపీ కునమల్ల లక్ష్మి,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సింహాచలం జగన్, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు గెల్లు శేఖర్, సర్పంచ్ లు కొమ్ము రాంబాబు,మారం జలంధర్ రెడ్డి, ఎంపీటీసీలు గాజుల మల్లేశం, లక్కాకుల రాణి శ్రీనివాస్, గొల్లపల్లి మల్లేశం, తాహసిల్దార్ ఉదయ్ కుమార్,ఆర్ఐ కరుణాకర్, పిఎసిఎస్ చైర్మన్ గూడ రాంరెడ్డి, మారం జగన్ మోహన్ రెడ్డి, సముద్రాల రమేష్ గుప్తా,కునమల్ల లింగయ్య, మేకల సంతోష్, మెరుగు జాని, ఏలేటి చంద్రారెడ్డి,గాదం భాస్కర్, బండ్ల గంగాధర్, ఏలేటి భాస్కర్, మందపల్లి శ్రీనివాస్,బారాస సీనియర్ కార్యకర్త ఉప్పు రాజయ్య పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య పరిష్కరించండి

### ఒకటో డివిజన్ కార్పొరేటర్ కొలగని శ్రీనివాస్

కరీంనగర్,మార్చి31( మనంన్యూస్)నగరపాలక సంస్థ పరిధిలోని ఒకటో డివిజన్ తీగలగుట్టపల్లిలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించడా నికి , నీటి సరఫరాపైప్ లైన్ పనులను సత్వరం పూర్తి చేయడానికి చర్యలు చేపట్టాలని కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ కోరారు. శుక్రవారం కరీంనగర్ నగరపాలక సంస్థ సాధారణ సర్వసభ్య సమావేశం కలెక్టరేట్ ఆడిటోరియం లోజరిగింది. ఇట్టి సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ తీగల గుట్టపల్లి ప్రాంతంలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం చేపట్టినపైప్ లైన్ పనులను త్వరగా పూర్తి చేయాలని, పనులను ఆలస్యం చేస్తున్న సంబంధిత కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలన్నారు. రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని , డివిజన్ ప్రజలకు తాగునీటి కష్టాలు తలెత్త కుండా, పైప్ లైన్ పూర్తి చేసి ప్రజలకు తాగునీరు అందించాలని కోరారు. అలాగే కుక్కలు పందుల బెడద డివిజన్లో తీవ్రంగా మారిందని, వాటి నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. డివిజన్ లోని అనేక ప్రాంతాల్లో గత రెండు నెలలుగావిద్యుత్ దీపాల నిర్వాహ సక్రమంగా లేకుండా పోయిందని, అనేక ప్రాంతాల్లో విద్యుత్ దీపాలు వెలగకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే నూతన విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టాలన్నారు. అలాగే డివిజన్లో నెలకొన్న సమస్యలపై మేయర్, కమిషనర్ దృష్టి సారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## తీగల వంతెన పనులు

# వేగవంతం చేయాలి

### మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్ బ్యూరో,మార్చి31( మనంన్యూస్): కరీంనగర్ తలాపున ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మానేరు రివర్ ఫ్రంట్ లో బాగంగా నిర్మిస్తున్న కేబుల్ బ్రిడ్జీ పనులు వేగవంతం చేయాలని రాష్ట బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. శుక్రవారం తీగల వంతెన నిర్మాణ పనులను మంత్రి గంగుల పరిశీలించారు.పనులు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అప్రోచ్ రోడ్ల నిర్మాణం డైనమిక్ టైటింగ్ ఏర్పాటు పనులు చివరి దశకు చేరుకున్నాయని త్వరలోనే వీటికి ఒక్కసారి ట్రయల్ రన్ నిర్వహిస్తామంటూ అదికారులు మంత్రి గంగులకు వివరించారు. అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం తో నిర్మించిన ఈ కేబుల్ బ్రిడ్జి నగరానికి ఒక పర్యాటక కేంద్రంగా మారనుందని మంత్రి అన్నారు. వీలైనంత తొందరగా పనులు పూర్తి చేసి ట్రయల్ రన్ నిర్వహించి వినియోగంలోకి తెచ్చేందుకు సిద్దం చేస్తున్నట్లు తెలిపారు.



## నగర అభివృద్దే ధ్యేయంగా పని చేస్తున్నాం

### కరీంనగర్‌ను అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోవడమే లక్ష్యం

### కరీంనగర్ మేయర్ సునీల్ రావు

కరీంనగర్, మార్చి 31 (మనం న్యూస్): కరీంనగర్ నగర అభివృద్దే ద్యేయంగా తమ పాలకవర్గం పని చేస్తోందని మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ కలెక్టర్ ఆడిటోరియంలో శుక్రవారం నగరపాలక సంస్థ సాధరణ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ సునీల్ రావు అధ్యక్షతన కమిషనర్ సేవా ఇస్లావత్ సమక్షంలో 14 అభివృద్ధి ఎజెండా అంశాలకు పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ప్రశ్నోత్తర సమయంలో పాలకవర్గ సభ్యులు డివిజన్ ల వారిగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సభా దృష్టికి తెచ్చారు. పలు డివిజన్ లలో తలెత్తుతున్న పారిశుధ్యం, మంచి నీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, మౌలిక వసతుల కల్పనలో భాగంగా నగరపాలక సంస్థ ద్వారా డివిజన్ లలో చేపట్టే రోడ్లు, డ్రైనేజీ సమస్యలు, స్మార్ట్ రోడ్డు అభివృద్ధి పనులు తదితర అంశాల పై సుదీర్ఘంగా సభలో చర్చించారు. నగరంలో కుక్కలు, పందులు, కోతుల సమస్యలతో ప్రజలు ఎదుర్కుంటున్న ఇబ్బందులను సభ దృష్టికి తెచ్చారు. సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనుల వేగవంతంపై సునీల్ రావు నగరపాలక సంస్థలోని వివిధ విభాగాల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మంత్రి గంగుల కమలాకర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ సహకారంతో కరీంనగర్ నగరం దినదినం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. స్మార్ట్ సిటీ నిధులు, నగరపాలక సంస్థ వివిధ గ్రాంట్లకు చెందిన వెయ్యి కోట్ల నిధులతో నగర వ్యాప్తంగా అన్ని డివిజన్ లలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. ఇప్పటి వరకు దాదాపు 75 శాతం పనులు పూర్తయినట్లు, 25 శాతం పనులను జులై మాసం లోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకొంటున్నట్లు తెలిపారు. విలీన గ్రామాల డివిజన్లతో పాటు శివారు ప్రాంతాల డివిజన్ల అభివృద్ధి పై ప్రధాన దృష్టి సారించి, పెద్ద మొత్తంలో నిధులను కేటాయించి అభివృద్ధి పనులు సాగుతున్నాయని తెలిపారు. అంతే కాకుండా మరో 120 కోట్ల రూపాయలతో మరిన్ని అభివృద్ధి పనులు చేసేందుకు టెండర్ ప్రక్రియ చేపట్టామని త్వరలోనే డివి న్ల వారిగా పనులు ప్రారంభించి పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.



ప్రధానంగా మంచి నీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించి ప్రజ లకు గత రెండున్నర సంవత్సరాలుగా ప్రతి రోజు నీరు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. వేసవి కాలంలో కూడ నీటి సరఫరాలో ఇబ్బందులు రాకుండా సమ్మర్ ఆక్షన్ ప్లాన్ పూర్తి స్థాయిలో అమలు చేస్తున్నట్లు తెలిపారు. స్టాండ్ బై మోటార్లు, జనరేటర్లు, ఇతర సామాగ్రిని సమకూర్చుకొని నీటి సరఫరా లో ఎక్కడ ఇబ్బందులు రాకుండా చర్యలు తీస్కుంటున్నట్లు తెలిపారు. నగరంలో ఎక్కడైనా టెక్నికల్ సమస్యలు తలెత్తితే తప్ప నీటి సరఫరా లో అంతరాయం లేకుండ ప్రజలకు త్రాగు నీరు అందిస్తున్నామని తెలిపారు. ఈ ప్రక్రియ ను నిరంతరంగా కొనసాగించేందుకు నగరపాలక సంస్థ స్థలంలో కుక్కల ఆప రేషన్ కోసం థియేటర్, సంరక్షణ కోసం ప్రత్యేక గదులు నిర్మాణం చేసుకొని నిరంతర ప్రక్రియగా దీన్ని కొనసాగిస్తామని తెలిపారు. నగరంలో స్వైర విహారం చేస్తున్న పందులను కూడ తరలించ చర్యలు చేపడుతున్నట్లు తెలి పారు. కోతుల బెడద నుండి ప్రజలను విముక్తి చేసేందుకు కోతులను పట్టి సుదూర ప్రాంతంలో వదిలే కార్యక్రమం నిరంతరంగా కొనసాగిస్తున్నామ న్నారు. ఈ సర్వ సభ్య సమావేశంలో పాలకవర్గ సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన పారమిత లిటిల్ జీనియస్ పాఠశాల వార్షికోత్సవ సంబరాలు

కరీంనగర్ కలెక్టరేట్, మార్చి 31 (మనం న్యూస్): నగరంలోని మంకమ్మతోట పారమిత లిటిల్ జీనియస్ ప్రీ ప్రైమరీ పాఠశాలలో ముదిత పేరిట వార్షికోత్సవ సంబరాలు శుక్రవారం అట్టహాసంగా నిర్వహించారు. నేటి నుంచి రెండు రోజుల పాటు నిర్వహించనున్న ఉత్సవాలను పారమిత విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో ప్రీప్రైమరీ పాఠశాల అత్యంత కీలకమైందన్నారు. ఈ సమయంలో చిన్నారులు ఆడుతూ పాడుతూ విద్యనభ్యసిస్తారని, పిల్లల మనస్తత్వానికి అనుగుణంగా విద్యాబోధన సాగిస్తూ వివిధ కార్యక్రమాలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగాను ముదిత అనే పేరుతో వార్షికోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, వివిధ



సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు కవితప్రసాద్, ఆనంద్ కమలాకర్, ప్రశాంత్, బాలాజీ, ఏస్ఓడి తిరుపతిరావు, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లి దండ్రులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు ఊపిరి పోస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్

## నా చివరి రక్తపు బిందువు చొప్పదండి ప్రజల కోసమే

## బిజెపి నేతల అసత్యపు ప్రచారాలను తిప్పికొట్టాలి

## చొప్పదండి ఎమ్మెల్యే సుంకే రవిశంకర్



చొప్పదండి, మార్చి31( మనంన్యూస్)తెలంగాణ ఉద్యమ కాలం నుండి పనిచేసిన యువ తెలంగాణ ఉద్యమకారులను ఎప్పటికప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గుర్తిస్తూ వారికి సరైన సమయంలో సరైన పదవులు ఇస్తూ వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటూ ఉద్యమకారులకు నేడు ఊపిరి పోస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రమేనని చొప్పదండి ఎమ్మెల్యే సుంకే రవి శంకర్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం చొప్పదండి నియోజకవర్గం లోని జి ఆర్ ఆర్ గార్డెన్స్ లో చొప్పదండి మండల రూరల్ ఆత్మీయుల సమ్మేళన సదస్సు మండల పార్టీ అధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన చొప్పదండి ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దీవెనలు చొప్పదండి నియోజకవర్గం ప్రజలపై ఉండడం వల్లే తాను ఇప్పటివరకు 12 వందల కోట్ల నిధులను తీసుకువచ్చి అభివృద్ధి చేయడం జరిగిందని పేర్కొన్నారు.

దేశంలోనే కెసిఆర్ ప్రభుత్వం పని చేసే ప్రభుత్వమని ప్రజల కోసం పథకాలు ప్రవేశపెట్టి నిరుపేద ప్రజానీకానికి కావలసిన అవసరాలను అడగకుండానే ప్రజలకు పథకాలను అమలుపరిచిన ఘనత కేవలం తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కు మాత్రమే చెందిందన్నారు. కేసీఆర్ చొప్పదండి ప్రజలపై ఉన్న మమకారంతో అత్యధిక నిధులను ఇచ్చి రాష్ట్రంలోనే చొప్పదండిని ఒక కోనసీమగా మార్చారని తెలిపారు. రాష్ట్రంలో పేరొందిన ప్రసిద్ధి చెందిన దేవాలయంగా గుర్తింపు పొందిన కొండగట్టు ఆంజనేయ స్వామి దేవాలయానికి ఇన్నేళ్ల చరిత్రలో అభివృద్ధి చేసిన నాయకుడు గానీ పార్టీ గానీ ఉందా? అని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ కొండగట్టు పర్యటనలో ఏకంగా 100 కోట్లు కేటాయించడమే కాకుండా ఇంకా 500 కోట్లు ప్రకటిస్తానని చెప్పడమే కాకుండా వెంటనే జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో 100 కోట్లకు సంబంధించిన జీవోను విడుదల చేసి చొప్పదండి ప్రజలపై ఉన్న, కొండగట్టు అంజన్న దేవాలయం పై ఉన్న ప్రేమను చాటుకున్నారని పేర్కొన్నారు. ఎంపీగా గెలిచిన బిజెపి బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంటుకు గాని చొప్పదండి నియోజకవర్గం కు గాని ఒక్క రూపాయి తెచ్చావా, కరీంనగర్ రైల్వే ఆర్ఓబి లేక ప్రజలు గేటు పడితే గంటల తరబడి ఇక్కడి ప్రజలు నరకయాతన అనుభవిస్తుంటే కనీసం ఆర్ ఓ వి బ్రిడ్జిని తేలేని దద్దమ్మ నీకు మా కెసిఆర్ ను విమర్శించే నైతిక అర్హత ఎక్కడిదని విమర్శించారు. ప్రజలకు ఉపయోగపడే పథకాలను అందిస్తుంటే వాటిపై తప్పుడు ప్రచారం చేస్తున్న బిజెపి కాంగ్రెస్ ఇతర పార్టీల నేతలకు సరైన గుణపాఠం చెబుతూ ఎప్పటికప్పుడు వారు చేసే అబద్ధపు ప్రచారాలను తిప్పికొట్టాలని చొప్పదండి కార్యకర్తలకు రవిశంకర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు జీవీ రామకృష్ణారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్, మాజీ అధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి, ఎంపీపీ చిలుక రవీందర్, జెడ్పిటిసి మాచర్ల సౌజన్య వినయ్ కుమార్, సింగిల్ విండో చైర్మన్లు వెల్మ మల్లారెడ్డి, మినుపాల తిరుపతిరావు, మార్కెట్ చైర్మన్ గడ్డం చుక్కారెడ్డి, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు బంధారపు అజయ్ కుమార్, సర్పంచులు వెల్మ నాగిరెడ్డి, గుంట రవి, తాళ్ల పెల్లి సుజాత శ్రీనివాస్ గౌడ్, పెద్ది శంకర్, సురేష్, రైతు బంధు అధ్యక్షులు గుడిపాటి వెంకట రమణారెడ్డి, మచ్చ రమేష్ తో పాటు ఎంపీటీసీలు, సర్పంచులు, పలు విభాగాల అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# డివిజన్ సమస్యల పట్ల దృష్టి సారించండి

## బీరప్ప పట్నాలకు ఏర్పాట్లు చేయండి

## -బిజెపి కార్పొరేటర్ కచ్చు రవి



కరీంనగర్,మార్చి31 (మనం న్యూస్): నగర పాలక సంస్థ పరిధిలోని 38వ డివిజన్‌లో నెలకొన్న ప్రధాన సమస్యలను పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవాలని 38వ డివిజన్ కార్పొరేటర్ కచ్చు రవి నగర మేయర్,మున్సిపల్ కమిషనర్ ను కోరారు.శుక్రవారంకరీంనగర్ లో జరిగిననగరపాలక సంస్థ సర్వ సభ్య సమావేశంలో కార్పొరేటర్ కచ్చు రవి మాట్లాడుతూ డివిజన్‌లోని అనేక ప్రాంతాల్లో ప్రజలు అనేక సమస్యలతోసతమతమవుతున్నారని,ప్రధానంగా రోడ్లు మురికి కాలువ సమస్యలు డివిజన్ ప్రజలకు ఇబ్బందికరంగా మారాయన్నారు. స్మార్ట్ సిటీ పనులు కొంతమేర చేసి నిలుపుదల చేయడంతో ఇబ్బందికరంగా ఉందన్నారు. అలాగే పిటిసి నుండి మురికి నీరు శ్రీహరి నగర్ ప్రాంతం మీదుగా పోవడంతో , మరి ముఖ్యంగా వర్షాకాలంలోశ్రీహరి నగర్ లోని ఇండ్లు నీట ముని గిపోతున్నాయని, ఇట్టి సమస్యను పరిష్కరించడానికి పలుమార్లు విజ్ఞప్తి చేసినందున , తక్షణం మురికి నీరు మళ్లింపు కొరకు చర్యలు చేపట్టాలని మేయర్ ను కోరారు. అలాగే ఏప్రిల్ నెల ఆఖరిలో కురుమ కులస్తులు జరుపుకునే పండగ బీరప్ప పట్నాలనీ, ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి పట్నాలు వేయడం ఆనవాయితీగా వస్తుందని, డివిజన్లో ప్రధాన జనాభా కలిగి ఉన్న కురుమ కులస్తుల బీరప్ప పట్నాల వేడుకల కు మున్సిపల్ నుండి తగిన ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు. బీరప్ప పట్నాల సందర్భంగా విద్యుత్ దీపాలు,సిరీస్ లైట్లు, టెంట్లు త్రాగునీరు సమకూర్చి,బోనాలు తీసుకుపోయే రహదారిలో మట్టి తో చదును చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. డివిజన్లోని పలు అంశాలను సమస్యలను మేయర్,కమిషనర్ వివరించడం జరిగిందని,దీనికి వారు సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరించడానికి తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్టు కార్పొరేటర్ రవి ఈ సందర్భంగా తెలిపారు.

# వాణిజ్య బ్యాంకుల కన్నా తక్కువ వడ్డీకే రుణాలు

## పోరండ్ల సొసైటీ అధ్యక్షులు సింగిరెడ్డి స్వామి రెడ్డి



తిమ్మాపూర్, మార్చి 31 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంపోరండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 65వ అర్ధ వార్షిక సాధారణ సర్వసభ్య సమావేశంను శుక్రవారం తిమ్మాపూర్ మండల కేంద్రంలో సింగిరెడ్డి స్వామి రెడ్డి ( చైర్మన్ ) అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సింగిరెడ్డి స్వామి రెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘాల ద్వారా రైతులకు వాణిజ్య బ్యాంకుల కన్నా తక్కువ వడ్డీకే సహకార సంఘం ద్వారా రుణాలు మంజూరు చేస్తున్నామని చెప్పారు. స్వల్ప, దీర్ఘ కాలిక రుణాలపై రైతులకు అవగాహన ఉండాల న్నారు. జిల్లాలో సహకార సంఘం ముందు వరసలో ఉండేందుకు సంఘం సభ్యులందరూ కృషి చేయాలని చైర్మన్ సూచించారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు ఎల్లాల రమణారెడ్డి, సీఈవో కళ్లెం చుక్క రెడ్డి, మాజీ సర్పంచ్ దుంద్ర రాజయ్య, డైరెక్టర్లు రెడ్డి అంజి రెడ్డి, గంకిడి సత్యనారాయణ రెడ్డి, అట్ల పోచమల్లు యాదవ్, గోపు మల్లారెడ్డి, అంజయ్య గౌడ్, తదిత రులు ఉన్నారు.

# పరీక్ష సామాగ్రి ఎంపిణీ చేసిన కౌన్సిలర్

జమ్మికుంట, మార్చి31(మనం న్యూస్ ):జమ్మికుంట మున్సి పల్ పరిధిలోని కొత్తపల్లి హైస్కూల్లో శుక్రవారం రోజున స్థానిక వార్డు కౌన్సిలర్ బొద్దుల అరుణ రవీందర్ సోమవారం నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు హాల్ టికెట్లు పంపిణీ చేయగా, మాజీ సర్పంచ్ బొద్దుల రవీందర్ విద్యార్థులకు పెన్నులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానో పాధ్యాయులు గంకిడి సమ్మిరెడ్డి, ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి ,హైస్కూల్ ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.



# ఉన్నతమైన ఆలోచన విదానమే విద్యార్థి ఉన్నతికి మూలం

### చొప్పదండి తహశీల్దారు అంబటి రజిత



కరీంనగర్, మార్చి31( మనం న్యూస్): ఉన్నతమైన ఆలోచన విదానమే విద్యార్థి ఉన్నతికి మూలమని చొప్పదండి తహ శీల్దారు అంబటి రజిత అన్నారు. విద్యార్థుల యొక్క వార్షిక పరీక్షల సందర్భంగా జాన్సన్ గ్లోబల్ హై స్కూల్ ఆద్వర్యంలోమహా శక్తి ఆలయంలో ఏర్పాటు చేసిన ఆశీర్వాద కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థి అనేవాడు విద్యను అభ్యసిస్తునపుడు ఎంత ఉన్నతంగా ఆలోచిస్తే వారి రాబోయె భవిషత్తు కూడా అంత ఉన్నతంగా ఉంటుందని తహ శీల్దారు రజిత అన్నారు. రాబోయే వార్షిక పరీక్షలు ఒక పండుగలాగా స్వీక రించి ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంత వాతావరణంలో రాసి మంచి మార్కులు సాదించాలని కోరారు.అనంతరం పిల్లలను ఆశీర్వదించారు. పూజ అనంతరం హాల్ టిక్కెట్లు పంపిణీ చేశారు. . ఈ కార్యక్రమంలో జాన్సన్ గ్లోబల్ హై స్కూల్ డైరెక్టర్ వుట్కూరి మహిపాల్ రెడ్డి , వరప్రసాద్ , రాంరెడ్డి , సింహాచలం హరికృష్ణ , వంగల సంతోష్ రెడ్డి , ఉపాధ్యాయుని ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సంపులో పడి యువకుడి మృతి



శంకరపట్నం , మార్చి31(మనం న్యూస్): శంకరపట్నం మండలం వంకాయ గూడెం గ్రామంలో ప్రమాదవశాత్తు వికలాంగుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే ఇజ్జిగిరి సతీష్ (35) అర్ధరాత్రి వేళ మలవిసర్జనకు వెళ్లగా ప్ర మాదవశాత్తు కాలుజారి సంపులో తలక్రిందులుగా పడడంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఉదయం సతీష్ కోసం గాలించగా ఇంటి ముందు ఉన్న సంపులో తేలుతూ కనిపించడంతో పోలీసులకు సమాచారమందించడంతోసంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## దేశాయిపల్లిలో కంటివెలుగు కార్యక్రమం



వీణవంక-మార్చి31 (మనంన్యూస్) : మండలంలోని దేశాయిపల్లి గ్రామంలో కంటివెలుగు కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ గాలేటి జ్యోతి సురేందర్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి హాజర య్యారు. కంటివైద్యులు డా॥ వంశీకృష్ణ దాదాపు రెండు వందల మందికి కంటి పరీక్ష లు చేసి అవసరమైన వారికి కంటి అద్దాలు అందజేశారు. ఈ కంటి వెలుగు కార్యక్రమం పది రోజుల పాటు కొనసాగుతుందని గ్రామస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని హెల్త్ అసిస్టెంట్ పాముల వెంకటరమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అజయ్, ఉపసర్పంచ్ నల్ల తిరుపతిరెడ్డి, వార్డు సభ్యులు ,ఏఎన్ఎం వెంకటరాజం, విజయ, అంగన్‌వాడీ టీచర్ రమా దేవి, ఫార్మాసిస్ట్ దివ్య, స్వప్న,ఆశాకార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# కంటి వెలుగు శిభిరం ప్రారంభం



ఇల్లంతకుంట మార్చి 31( మనం న్యూస్ ): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కంటి వెలుగు వైద్య శిబిరాన్ని వంతడుపుల గ్రామంలో ఇల్లంతకుంట ఎమ్మార్వో రవికాంత్ తో కలిసి ప్రారంభించారు.అనంతరం ఇల్లంతకుంట వైస్ ఎంపీపీ సుదగోని శ్రీనాథ్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుందని అన్నారు. అందత్వ నిర్మూలనే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. కంటి వెలుగు శిబిరంలో భాగంగా ప్రజలకు ఉచిత కంటి పరీక్షలు చేయడమే కాకుండా ఉచితంగా మందులు, అద్దాలను ప్రభుత్వమే అందిస్తుందని అన్నారు. అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు ప్రభుత్వమే ఉచితంగా చేపిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఉచితంగా కంటి పరీక్షలు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో మండల తహశీల్దార్ రవికాంత్ , వైద్యాధికారి కట్ట రమేష్ , ఉప సర్పంచ్ బోయిని పద్మ - పర్శరాం, వార్డు సభ్యులు అన్నాడి నవీన్ రెడ్డి, దురుముట్ల శ్రీనివాస్ , వి. ఆర్.ఓ సింగారెడ్డి పంచాయితీ కార్యదర్శి సరస్వతి , ఏ ఎన్ ఎం జ్యోతి , స్టాఫ్ నర్స్ సంధ్య , మరియు ఆశాలు పద్మ , విజయ , సౌమ్య , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందుర్తిలో పోషణ అభియాన్

### పౌష్టిక ఆహారంతీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

### ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి అన్నారు

చిగురుమామిడి,మార్చి31( మనంన్యూస్): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో పోషణ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భవతులకు మరియు కిశోర బాలికలకు పౌష్టిక ఆహారం పట్ల చిరుధాన్యాల పట్ల అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు.ఈ సంధర్బంగా ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలు గాని గర్భవతులు గాని పౌష్టిక ఆహారం సమయానికి తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని మరియు అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే పౌష్టిక ఆహారాలను గర్భవతులు ఉపయోగించుకోవాలని తెలిపారు.11 నుండి 18 సంవత్సరాల కిశోర బాలికలకు ఐరన్ ఎక్కువగా ఉన్న ఆకుకూరలు పండ్లు ,బెల్లం, నువ్వులు, డ్రై ఫ్రూట్స్, పాలు ,కోడిగుడ్లు తీసుకుంటే రక్తహీనతకు గురికాకుండా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. అనంతరం గర్భవతులకు శ్రీమంతం, ఏడు నెలల పిల్లలకు అన్నప్రాసనలు అక్షరాభ్యాసాలు చేపించారు..ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ జయశ్రీ, అరవింద, సర్పంచ్ అందే స్వరూప, ఎంపిటిసి అందే స్వప్న, ఎంపీటీసీ 2 కోమటిరెడ్డి చంద్రకళ, వార్డ్ సభ్యులు చింతపూల శ్యామల, చింతపూల మౌనిక, అప్పాల యశోద, బుర్ర విజయ అంగన్వాడి టీచర్స్ లక్ష్మి ,విజయ, సరస్వతి, మావురవ్వ, తల్లులు గ్రామస్తులు పాల్గొన్నారు..

## చిరుప్రాయంలోనే తల్లిదండ్రులను కోల్పోయి...

కరీంనగర్ బ్యూరో, మార్చి 31( మనం న్యూస్ ): విధి ఆడిన నాటకంలో ఆ చిన్నారులిద్దరూ లేలేత ప్రాయంలోనే తల్లిదండ్రులను కోల్పోయారు. కానరాని లోకాలకు తండ్రి వెల్లి పోయిన అక్కున చేర్చుకునేందుకు అమ్మ ఉందన్న ఆశను కూడా దూరం చేసింది రోడ్డు ప్రమాదం. పదిహేనళ్ల ప్రాయంలో పెద్దోడు ప్రజ్ఞ, 12 ఏళ్ల వయసులో చిన్నోడు రిషిక్ లకు ఇక తాతయ్య కుటుంబ సభ్యులే తల్లిదండ్రులుగా మారి చేదోడుగా నిలవాల్సిన పరిస్థితి తయారైంది. శుక్రవారం ఉదయం కరీంనగర్ సిరిసిల్ల బైపాస్ రోడ్డు ప్రమాదం ఇద్దరు చిన్నారులను అనాథలుగా మార్చింది. తల్లిదండ్రులు మృత్యు ఒడిలోకి చేరిపోవడంతో పదో తరగతి చదువుతున్న ప్రజ్ఞ, ఆరో తరగతి చదువుతున్న రిషిక్ లు దిక్కులు పిక్కటిల్లేలా ఏడుస్తున్న తీరు అందరినీ కలిచివేస్తోంది.

**ఎనిమిదేళ్ల క్రితం నాన్న...** ఎనిమిదేళ్ల క్రితం గుండెపోటు రూపంలో చిన్నారుల తండ్రి బైరెడ్డి తిరుపతి రెడ్డి హఠన్మారణం చెందడంతో ఒక్క సారిగా ఆ కుటుంబం విషాదంలో కూరుకుపోయింది.చిరుప్రాయంలోనే ఉన్న చిన్నారులు తండ్రికి దూరం కావడం వారి కుటుంబ సభ్యులందరిని కలిచివేసింది. ఇటువంటి పరిస్థితుల్లో తల్లి రజిత గుండె ధిటువు చేసుకుని చిన్నారుల ఆలనాపాలనా చూసుకోవాలని, వారిని పెంచి పెద్ద చేయాలని ప్రతి ఒక్కరూ సూచించారు. కడదాక సహజీవనం చేయాల్సిన భర్తను అర్థాంతరంగా మృత్యువు తీసుకెళ్లడంతో మానసికంగా కుంగిపోయినప్పటికీ రజిత మాత్రం తన పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని గుండె నిబ్బరం చేసుకుని జీవనం సాగిస్తున్నారు. తన బిడ్డలిద్దరిని ఉన్నత శిఖరాలకు చేర్చాలన్న లక్ష్యంతో అటు విధులు నిర్వర్తిస్తూ ఇటు పిల్లల బాగోగులు చూసుకుంటున్నారు.

**నేడు తల్లి...** శుక్రవారం ఉదయం సిరిసిల్ల బైపాస్ రోడ్డు క్రాసింగ్ వద్ద మిక్సింగ్ ట్యాంకర్ రజిత స్కూటీ మీదుగా దూసుకెళ్లడంతో ఆమె అక్కడికక్కడే విగతజీవిగా మారిపోయారు. పిల్లలను స్కూళ్లో దింపి మరో పది మీటర్ల దూరం వెళ్తే ఆర్టీసీ బస్సు కోసం వెయిట్ చేయాల్సిన రజితను ట్యాంకర్ రూపంలో మృత్యువు కబళించింది. దీంతో కొద్ది రోజులుగా మానేరు స్కూల్ బస్ స్టాప్ వరకు స్కూటీపై వెల్లి అక్కడి నుండి బస్సులో మోడల్ స్కూల్ కు వెల్తున్నారు రజిత. అనూహ్యంగా రోడ్డు ప్రమాదంలో ఆమె కూడా చనిపోవడంతో పిల్లలిద్దరూ పెద్ద దిక్కును కోల్పోయారు.

**ఈ సమయంలోనూ...** మానకొండూరు మండలం గంగిపెల్లికి చెందిన రజిత తల్లిదండ్రులకు ఆమె రోడ్డు ప్రమాదంలో మరణించిందన్న విషయం తెలుసుకుని బైక్ పై హుటాహుటిన బయలు దేరారు. కూతురు కానరాని లోకాలకు వెల్లిపోయిందన్న సమాచారం అందుకున్న నర్సింహారెడ్డి దంపతులు ఆందోళనతో బైక్ పై వస్తుండగా అల్గునూరు వద్ద రోడ్డు ప్రమదం జరిగింది. ఈ ఘటనలో రజిత తండ్రి నర్సింహారెడ్డి చేయి విరగడంతో ఆయన్ను ఆసుపత్రికి తరలించారు.

# పదో తరగతి విద్యార్థులకు పెన్నులు ,ప్యాడ్‌లు అందజేత



ఇల్లంతకుంట మార్చి 31( మనం న్యూస్) : మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 44 మంది పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు హరీష్ పెన్నులు,ప్యాడ్ లు అందజేశారు. యువసేన సభ్యులు మామిడి హరీష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ పాఠశాల లోనే విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులుగా తమ వంతు పాఠశాలకు సేవ చేయడానికి తమకు అవకాశం కల్పించిన ప్రధానోపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి ఎల్లవేళలా ముందువుంటామని అన్నారు. పదవ తరగతి పరీక్షలకు సిద్ధం అవుతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ పరీక్ష లో 10 జిపిఎ సాధించిన విద్యార్థులందరికి ప్రతి ఒక్కరికి 3016/- రూపాయలు ప్రోత్సహం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు మహేష్ చంద్ర , యువసేన సభ్యులు ,ఏలుక వర్ధన్, గొట్టె అఖిల్ పూర్వ విద్యార్థులు బద్దం ఎల్లారెడ్డి,నాగసముద్రాల సంతోష్, పున్ని సంపత్, పున్ని రాజు, దామెర కృష్ణ, పొన్నం కృష్ణ మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్



జమ్మికుంట, మార్చి31( మనం న్యూస్ ):జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆబాధి జమ్మికుంటకు చెందిన సట్ల సునీల్ గౌడ్ తల్లి సట్ల సుశీల ఇటీవల గుండె పోటుతో మృతి చెందగా మృతురాలి కుటుంబ సభ్యులను శుక్రవారం రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతురాలి ఫోటోకు పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న-కోటి పబ్బు రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ బోర్డు కోర్సు పరీక్షకు 695మంది విద్యార్థులు హాజరు

### ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన

పెద్దపల్లి, మార్చి 31(మనం ప్రతినిధి): జిల్లాలో ఇంటర్ బ్రిడ్జి కోర్సు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని, శుక్రవారం ఇంటర్ జనరల్ బ్రిడ్జీ కోర్సు మాథ్స్ పేపర్-1, వొకేషనల్ బ్రిడ్జీ కోర్సు ఫిజికల్ సైన్స్ పేపర్-1 పరీక్ష జరుగగా (695)మంది పరీక్షకు హాజరుకాగా (76)మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 10పరీక్షా కేంద్రాలలో బ్రిడ్జీ కోర్సు సంబంధించి జనరల్, వొకేషనల్ కలిపి (771)మంది పరీక్ష రాయాల్సి ఉండగా, జనరల్ అభ్యర్థులు ఒకరు పరీక్ష రాయాల్సి ఉండగా, గైర్హాజరు అయ్యారని, అలాగే వొకేషనల్ (770) మందికి గాను (695)మంది హాజరు కాగా (75) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని తెలిపారు. జిల్లాలో శుక్రవారం 90.14శాతం హాజరయ్యారని, మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని, ప్రశాంతంగా పరీక్ష జరిగిందని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన ఆప్రకటనలో తెలిపారు.

# కెటిఆర్ దిష్టిబొమ్మ దహనం



ఇల్లంతకుంట, మార్చి 31 (మనం న్యూస్)ః ప్రధాని నరేంద్ర మోడీ పట్ల అనుచిత వ్యాఖ్యలకు పాల్పడ్డారని నిరసిస్తూ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నాగసముద్రాల సంతోష్ ఆధ్వర్యంలో మంత్రి కెటిఆర్ దిష్టిబొమ్మను శుక్రవారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ దేశ ప్రధానిపై అనుచిత వ్యాఖ్యలకు పాల్పడ్డ కెటిఆర్ తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు పున్ని సంపత్, దళిత మోర్చా మండల ప్రధాన కార్యదర్శి మామిడి హరీష్, శక్తి కేంద్రాల ఇంచార్జిలు బద్దం ఎల్లారెడ్డి, పొన్నం కృష్ణ, బూత్ అధ్యక్షులు పున్ని రాజు, చుక్క రమేష్, దళిత మోర్చా నాయకులు ఎలుక వర్ధన్, గొర్రె అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## సాఫీగా సాగిన మున్సిపల్ సర్వసభ్య సమావేశం



మెట్‌పల్లి, మార్చి 31 (మనం న్యూస్)ః మున్సిపల్ చైర్ పర్సన్ రణవేణి సుజాత సత్యనారాయణ అధ్యక్షతన పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మున్సిపల్ సర్వసభ్య సమావేశం సాఫీగా సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో పట్టణ అభివృద్ధి కోసం 34 అంశాలను సుదీర్ఘంగా చర్చించిన అనంతరం మున్సిపల్ కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం చేసింది. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బోయిన పల్లి చంద్రశేఖర రావు, కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాసామ్య విలువలను బీజేపీ మంట కలుపుతోంది

**కక్షపూరితంగానే రాహుల్‌పై అనర్హత వేటు**

**5వ తేదీనుండి రాహుల్‌గాంధీ సత్యమేవ జయతే యాత్ర**

**మోదీపై దేశవ్యాప్త పోరాటం చేస్తాం**

**టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు గోపిశెట్టి నిరంజన్**



పెద్దపల్లి, మార్చి 31(మనం ప్రతినిధి): దేశంలో ప్రజాసామ్య విలువలను బీజేపీ ప్రభుత్వం మంట కలుపుతుందని, కక్షపూరితంగానే కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీపై బీజేపీ కుట్రలో భాగంగానే అనర్హత వేటు వేసిందని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు గోపిశెట్టి నిరంజన్ ఆరోపించారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటి ఆదేశాల మేరకు దేశ వ్యాప్తంగా పలు జిల్లా కేంద్రాలలో నిర్వహిస్తున్న మీడియా సమావేశాలలో భాగంగా భూషణవేన రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ నేత, పార్లమెంట్ సభ్యులు రాహుల్‌గాంధీ దేశంలో ఆర్థిక నేరాలు చేస్తున్న వారిలో లలిత్ మోదీ, నీరోమోదీ, నరేంద్రమోదీలను ఉద్దేశించి తన ప్రసంగంలో విమర్శించారు. దేశంలో ఉన్న ఇతర మోదీలను విమర్శించలేదని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేస్తున్న విమర్శలను తట్టుకోలేకనే మోదీ ప్రభుత్వం ఆయనపైరాజకీయ కుట్ర చేస్తుందని మండిపడ్డారు. రాహుల్‌పై అనర్హత వేటు వేసినంత మాత్రాన ప్రధాని మోదీ ఆయన గొంతును నొక్కలేరని అన్నారు. పార్మమెంట్‌లోపల ఉన్నా, బయట ఉన్నా గాంధీ కుటుంబం విలువ ఏమాత్రం తగ్గిపోద న్నారు. గాంధీ కుటుంబంపై ప్రధాని మోదీ ఎంత కక్షపెంచుకున్నారో చెప్పడానికి రాహుల్‌గాంధీపైన అనర్హత వేటు వేయడమే ఇందుకు నిదర్శనమన్నారు. పార్లమెంట్‌లో గాంధీపేరు వినిపించకూడదని మోదీ, బీజేపీ కక్షగట్టాయని ఆరోపించారు. ఆదానీ అంశంపై పార్లమెంటులో చర్చ జరగకుండా దృష్టి మళ్లించేందుకే రాహుల్‌పై అనర్హత వేటు వేశారని అన్నారు. రాహుల్‌కుటుంబ సంపదంతా దేశానికి అంకితం చేశారని, ఈచరిత్ర ఎవరికి లేదని తెలిపారు. దేశంలో జోడోయాత్రలో భాగంగా రాహుల్‌గాంధీకి వచ్చి అనుహ్య స్పందనను చూసి బీజేపీకి కంటిమీద కులుకు లేకుండా చేసిందన్నారు. రాహుల్ అనర్మత వేటు అంశంపై పోరాడేందుకు ప్రణాళికలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దేశంలో ప్రజాసామ్యాన్ని రక్షించడానికి కాంగ్రెస్‌పార్టీ ఎన్నిత్యాగాలకైనా సిద్దంగా ఉంటుందన్నారు. ఈనెల 5నుండి జ్రాస్యా పరిరక్షణకై రాహుల్‌గాందీ కోలార్ నుండి సత్యమేవ జయతే యాత్రను ప్రారంభించి దేశ వ్యాప్తంగా యాత్రను కొనసాగిస్తూ బీజేపీ కుట్రలను ఎండగట్టనున్నట్లు తెలిపారు. ఈసమావేశంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ భూషణవేన రమేష్‌గౌడ్, పట్టణాధ్యక్షులు భూషణవేన సురేష్‌గౌడ్, పీసీసీ సెక్రటరీ పెర్కశ్యాం, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు కల్వల శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు బండారి సునిల్‌గౌడ్, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు పూదరి చంద్రశేఖర్ పటేల్, ఎస్‌కే అక్బర్‌అలీ, యండీ సర్వర్, పట్టణ ఉపాధ్యక్షుడు వేముల రాజు,సంతోష్ ,విజయ్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# వివాదాస్పద స్థలాన్ని పరిశీలించిన అధికారులు



హుజురాబాద్, మార్చి 31 (మనం న్యూస్)ః హుజురాబాద్ పట్టణ శివారులోని మోడల్ చెరువు నుండి గుండ్ల చెరువుకు నీటిని తరలించే గొలుసు కాలువ ప్రాంతంలో పలువురు గోడ నిర్మించడంతో పంట పొలాల్లోని నీరు చేరి పంటలకు నష్టం వాటిల్లుతుందని పేర్కొంటూ సోషల్ మీడియా ద్వారా వైరల్‌గా మారింది. దీనికి స్పందించిన హుజరాబాద్ తహసిల్దార్ సిహెచ్. కోమల్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి వివాదాస్పదంగా మారిన గోడ ప్రాంతాన్ని శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కోమల్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో గోడ నిర్మాణాన్ని పరిశీలించినట్లు, రెవిన్యూ, ఇరిగేషన్ శాఖల రికార్డులను పరిశీలించిన తర్వాత చర్యలు తీసుకుంటామన్నారు. రికార్డులు పరిశీలించిన తర్వాత గోడ నిర్మాణం తప్పని తేలితే ఉన్నతాధికారులకు వివరించి చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. మోడల్ చెరువు ఆయకట్టు తదితర వివరాలను పరిశీలించిన తర్వాత ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని తెలిపారు.

# శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నిర్మాణానికి భూమిపూజ



పెద్దపల్లి, మార్చి 31 (మనం ప్రతినిధి): జిల్లా కేంద్రంలో పోతులూరి శ్రీవీర బ్రహ్మేంద్రస్వామి వారి ఆలయ నిర్మాణానికి పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి శుక్రవారం భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చాలాకాలంగా విశ్వబ్రాహ్మణుల చిరకాల కోరికగా నిలిచిపోయిన ఆలయ నిర్మాణ పనులకు పునాది వేయడం సంతోషంగా ఉందన్నారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా ఆలయ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని కమిటి సభ్యులకు సూచించారు. ఈకార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ వేదపండితులు చిలుముల వీరాచారి, గొట్టిముక్కుల రామచంద్రంచారి, తెలంగాణ రాష్ట్ర స్వర్ణకార సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి కందుకూరి ప్రకాష్ (పెద్దన్న),కట్ట సదానందం ఎర్రోజు రాజేంద్రప్రసాద్, కాసర్ల శ్రీనివాస్, జిల్లా గౌరవఅధ్యక్షుడు బస్వపాత్రుని వెంకటనర్సయ్య, రంగు శ్రీనివాస్, భీమోజు సురేందర్, కందుకూరి పూర్ణచారి, శ్రీరామోజు రాజు, విజయగిరి శ్రీను, శ్రీరామోజు నీలయ్య, నూతి తిరుపతి, అధిక సంఖ్యలో విశ్వబ్రాహ్మణులు పాల్గొన్నారు.



ప్రజల ఆరోగ్యం, సంక్షేమ అభివృద్ధిలో

# తెలంగాణ దేశానికే ఆదర్శం

### కంటి వెలుగుశిభిరాలు ప్రారంభించిన మేయర్




కరీంనగర్, మార్చి31(మనం న్యూస్): ప్రజల్లో అందత్వాన్ని రూపు మాపేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగులో భాగంగా కరీంనగర్ లో శుక్రవారం రోజు మేయర్ యాదగిరి సునీల్ రావు, కమీషనర్ సేవా ఇస్లావత్ 3,9 వ డివిజన్ల లో పర్యటించారు. 3 వ డివిజన్ కిసాన్ నగర్ లో కార్పోరేటర్ కంసాల శ్రీనివాస్ తో కలిసి కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. మరో 9 వ డివిజన్ కోతిరాంపూర్ లో కార్పోరేటర్ ఐలేందర్ యాదవ్ తో కలిసి మరో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభి స్థానికంగా ఉండి పరువురు మహిళలు, వృద్దులను కంటి సమస్యలు అడిగి తెలుసుకొని కంటి వెలుగులో పరీక్షలు చేయించారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య రక్షణే ద్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రెండో విడుత కంటి వెలుగును ప్రతిష్టాత్మకంగా చేపట్టారని తెలిపారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమ, అభివృద్ధి లో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రం లో కూడ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు మచ్చుకైన కనిపించవని తెలిపారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోని ఉచితంగా పరిక్షలు చేయించుకొని కంటి అద్దాలను పొందడం జరుగుతుందన్నారు. నగర వ్యాప్తంగా ఇప్పటి వరకు 80 వేల మందికి కంటి వెలుగు శిభిరాల్లో కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలను పంపిణీ చేసినట్లు తెలిపారు.దాదాపు 40 వేల మందికి రీడింగ్ గ్లాసెస్ అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ త్రియంభకేశ్వర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మాయ మాటలు చెప్పి నగలు దొంగిలించిన ఇద్దరు దొంగల అరెస్టు




జమ్మికుంట, మార్చి 31 (మనం న్యూస్)ః అమాయక వృద్ధ మహిళలను టార్గెట్ చేస్తూ వారికి మాయమాటలు చెప్పి మోసం చేస్తూ వారి మెడలో ఉన్న నగలను దొంగిలిస్తున్న ఇద్దరు దొంగలను జమ్మికుంట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హుజురాబాద్ ఎసిపి వెంకట్ రెడ్డి, పట్టణ సిఐ వెంకట్ రెడ్డితో కలిసి శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఆయన కథనం మేరకు భూపాలపల్లి జిల్లా గుడాటి పల్లెకు చెందిన చిలువేరు రాజు (25) రేగొండ మండలం పోచంపల్లికి చెందిన రేడుకుంట్ల ప్రభాకర్ (30)లు పెయింటింగ్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. సులువుగా డబ్బు సంపాదించాలని జల్సాలకు అలవాటు పడి వృద్ధులను టార్గెట్ చేస్తూ వారిని నమ్మించి వారి మెడలో ఉన్న నగలను దొంగిలించడం పనిగా పెట్టుకున్నారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలో పెట్రోలింగ్ చేస్తున్న పోలీసు వాహనాలను చూసి పారిపోతుండగా ఎస్సై యూనిస్ అహ్మద్ సిబ్బందితో కలిసి వారిని పట్టుకోవడానికి ప్రయత్నించారు. ఈ సందర్భంగా ఒకరు తప్పించుకొని పోగా ఇద్దరు నిందితులను పోలీసులు పట్టుకున్నారు. ఆ ఇద్దరిని విచారించగా జమ్మికుంట పట్టణంలో ఫిబ్రవరి నెల 14వ తేదీ న మాచనపల్లి గ్రామానికి చెందిన రాజమ్మ అనే వృద్ధురాలి మెడ నుండి బంగారాన్ని దొంగిలించినట్లు తేలింది. ఇప్పటివరకు మీరు దొంగతనం చేసిన బంగారం విలువ రెండు లక్షల నలభై మూడు వేల రూపాయలు ఉంటుందన్నారు. దొంగలను పట్టుకునే విషయంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై యూనిస్ అహ్మద్, హెడ్ కానిస్టేబుళ్ల మోహన్, రాజేశ్వరరావు, కానిస్టేబుల్ సురేందర్, హోంగార్డులు మహేష్, అశోక్, సురేష్, రాజయ్యలను ఏసిపి వెంకట్‌రెడ్డి, సిఐ రామచందర్రావు ప్రత్యేకంగా అభినందించారు.

# విద్యార్థులు జంక్ ఫుడ్ నిషేధించి పౌష్టికాహారం తీసుకోవాలి: మేయర్ సునీల్ రావు

కరీంనగర్, మార్చి 31( మనం న్యూస్ ): కంటికి చక్కగా కనిపించినాలుకకు రుచిని ఇచ్చే ఆహార పదార్థాలు ఆరోగ్యానికి మంచివి కాదని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ లోని 9 వ డివిజన్ కోతిరాంపూర్ ఓ హైస్కూల్ లో శుక్రవారం రోజు ఐసీడీఎస్ శాఖ ఆద్వర్యంలో పౌష్టికాహారం పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరిగింది. పోషణ అభియాన్ పక్షోత్సవాల్లో భాగంగా జరిగిన ఈ కార్యక్రమానికి నగర మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. స్థానిక కార్పొరేటర్ ఐలేంధర్ యాదవ్ తో కలిసి పోషణ పక్షం కార్యక్రమాన్ని ప్రారంభం చేసి పౌష్టికాహార విలువల పై విద్యార్థులకు సూచనలు చేశారు. మిల్లెట్స్, పౌష్టికా హారం అంశాల పై వ్యాసరచన చేసిన విద్యార్థులకు మేయర్ తన చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. అనంతరం బిలాముతో కేక్ ను విద్యార్థులతో కలిసి కట్ చేసిబాలామృత లడ్డులను పంపిణీ చేశారు. పోషణ పక్షం లో పలువురు విద్యార్థులు పప్పు ది నుసులు, మొక్కజొన్న , రాగులు, చిరుధన్యాలతో తయారు చేసిన ఆహార పదార్థాలను తీసుకొచ్చి ప్రదర్శించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పిల్లలు, గర్భిణీ స్త్రీ లలో పోషక ఆహార లోపాన్ని నివారించేందుకు పోషక అభియాన్ పేరిట ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. ఐసీడీఎస్ శాఖ ద్వారా అంగన్ వాడీ సెంటర్లు ఏర్పాటు చేసి పిల్లలు, గర్భిణీలకు బలమైన ఆహారం అందిస్తుందన్నారు. చిన్నారులు ఆరోగ్యంగా ఉంటేనే రాబోయే రోజుల్లో సమాజాభివృద్ధి



జరుగుతుందన్నారు. విద్యార్థులు కేక్ లు, ఫీజు, బర్గర్ లాంటి జంకు ఫుడ్ ను పూర్తిగా నిషేదించిఆకు కూరలు, కూరగాయలు, పాలు,గుడ్డు, పప్పుదిసులు, చిరు ధాన్యాలతో తయారు చేసిన పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లలకు పౌష్టిక, బలమైన ఆహారం అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీఓ ఉమారాణీ, అంగన్ వాడీ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

### కేంద్ర ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యానికి నిరసనగా కలెక్టర్ ముట్టడి

### ఎంఎస్పీ జిల్లా కో ఆర్డినేటర్ అంబాల రాజేందర్ మాదిగ




పెద్దపల్లి, మార్చి 31(మనం ప్రతినిధి): పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని ఎంఎస్పీ జిల్లా కో ఆర్డినేటర్ అంబాల రాజేందర్ మాదిగ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడంలో కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా శుక్రవారం ఎంఎస్పీ, ఎంఆర్పీఎస్,ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముట్టడించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత 29 ఏళ్లుగా మాదిగ జాతి మొత్తం విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో పూర్తిగా వెనుకబాటుకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణపై మంద కృష్ణమాదిగ ఆధ్వర్యంలో వివిధ పద్దతులలో మాదిగ జాతి ఆవేదనను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ బిల్లును సమర్థిస్తూనే అధికారంలోకి రాగానే మాదిగ జాతి మొత్తాన్ని మోసం చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్రం అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను మొదట నుండి సమర్థిస్తూనే తమ ప్రభుత్వం అధికారంలోకివస్తే వంద రోజులలో వర్గీకరణ చేస్తామని ఎన్నికల మెనిఫెస్టోలో పెట్టి అధికారంలోకి వచ్చి 9ఏళ్లు గడుస్తున్నా ఎస్సీ వర్గీకరణ చేయడంలో తీవ్ర జాప్యం చేస్తోందన్నారు. బీజేపీ ప్రభుత్వానికి అనుకూలమైన ప్రజలు ఎవ్వరూ కోరుకొని చట్టాలను మాత్రం ఎన్ని అడ్డంకులు ఎదురైనా చట్టం చేసుకున్నారని ఆగ్రహించారు. ఎస్సీ వర్గీకరణ కు చట్టబద్ధత కల్పించకపోతే సమాజంలో ఉన్న అన్ని పేదకులాలను కలుపుకొని ఓటు అనే ఆయుధంతో బీజేపీకి తగిన బుద్ది చెబుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎంఎస్పీ పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జి తాండ్ర శ్రీనివాస్ మాదిగ, మంథనినియోజకవర్గం ఇంచార్జి మంతెన చందు మాదిగ, రామగుండం ఇంచార్చి మంద రవికుమార్ మాదిగ, అంబాల నరేష్, మాటూరి ఉపేందర్, పెరిక నర్సయ్య, మధునయ్య, కనుకుంట్ల అజయ్, రాజయ్య, రాంబాబు, గట్టయ్య, నవీన్, భగత్ తదితరులు పాల్గొన్నారు.



## జమ్మికుంట పరిసర వాసులకు వరం అమృత హాస్పిటల్

### ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్





జమ్మికుంట, మార్చి 31 (మనం న్యూస్)ః ఉత్తర తెలంగాణలో అతిపెద్ద వ్యాపార కేంద్రంగా పేరొందిన జమ్మికుంట పట్టణంలో అన్ని వ్యాధులకు సంబంధించిన ఆస్పత్రులు అందుబాటులో ఉన్నప్పటికీ గుండె సంబంధిత, నరాల సంబంధిత ఆస్పత్రి లేకపోవడంతో పరిసర ప్రాంతాల ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురయ్యారని, అమృత హాస్పిటల్ నిర్వాహకులు వాటి సేవలను అందుబాటులోకి తీసుకురావడం ఈ ప్రాంత ప్రజలకు వరంగా మారనుందని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ అన్నారు .జమ్మికుంట మండల కేంద్రంలోని వీణవంక రోడ్డు లో నూతనంగా ఏర్పాటు చేసిన అమృత న్యూరో, కార్డియో ఆస్పత్రిని శుక్రవారం మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావుతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జమ్మికుంటలో మొట్టమొదటిసారిగా ఫుల్ టైం న్యూరో మరియు కార్డియాలజీ వైద్య సేవలు అందుబాటులోకి రావడం ఆనందదాయకమని ,నరాల వైద్య నిపుణురాలు డాక్టర్ ఇంటూరి భావన ,గుండె సంబంధిత వైద్య నిపుణులు డాక్టర్ అరువ ప్రశాంత రెడ్డి ఇలాంటి యువ వైద్యులు పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆశ భావం వ్యక్తం చేశారు .పేద ప్రజలకు సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా జమ్మికుంట పట్టణంలో మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడం ఆనందదాయకమని ఆసుపత్రి యాజమాన్యాని ఆయన అభినందించారు .ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు ,పిఎసిఎస్ చైర్మన్ పొన్నగంటి సంపత్ కుమార్ ,మున్సిపల్ వైస్ చైర్మన్ దేశినిస్వప్నకోటిహుజురాబాద్ జమ్మికుంట ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏ సుధాకర్ ,కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ ప్రెసిడెంట్ పైడిమర్రి వెంకటేశ్వర్లు సీనియర్ వైద్యనిపుణులు సత్యం సావిత్రి ,స్థానిక వైద్యులు , స్థానిక కౌన్సిలర్ ,ఆసుపత్రి యాజమాన్యం సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా సకల గుణాభిరాముని పట్టాభిషేకం

ఇల్లందకుంట, మార్చి 31 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లాలోని అపర భద్రాద్రి ఇల్లందకుంట శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవాలయంలో శుక్రవారం సకల గుణాభిరాముని పట్టాభిషేక కార్యక్రమం అంగరంగ వైభవంగా, కన్నుల పండువగా జరిగింది. శ్రీ రామనవమి ఉత్సవాల్లో భాగంగా సీతారాముల కళ్యాణం అనంతరం మరుసటి రోజు పుష్యమి నక్షత్రం సందర్భంగా నిర్వహిస్తోన్న శ్రీ రామ పట్టాభిషేక క్రతువును ఆలయ అర్చకులు రామాచార్యులు, వంశీధర్ ఆచార్యుల వేద మంత్రోచ్చారణల మధ్య ఘనంగా నిర్వహించారు. మల్యాలకు చెందిన శ్రీధర్ రెడ్డి పద్మ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన పట్టాభిషేక కార్యక్రమంలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 108 మంది భక్తులు 108 స్వర్ణ పుష్పాలను తీసుకుని వచ్చి, స్వర్ణ పుష్పాలంకరణ సేవను నిర్వహించారు. అనంతరం శ్రీ రామచంద్రుని శిరస్సుకు పట్టాభిషేక కిరీటాన్ని అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీ రామచంద్రస్వామి పరిపాలన దక్షతను, ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకున్న తీరును భక్తులకు వివరించారు. అనంతరం శ్రీరాములపల్లిలోని సీతారామ రైస్ మిల్ యాజమాన్యం ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్



కంకణాల శ్రీలత సురేందర్ రెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ కందాల కొమురెల్లి, దేవాలయ శాఖ అడిషనల్ కమిషనర్ చంద్రశేఖర్, ఆలయ ఇన్చార్జి ఈవో వెంకన్న, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.





## జాతీయ స్థాయి పోటీల్లో అల్ఫోర్స్ విద్యార్థిని లాస్యశ్రీ ఉత్తమ ప్రతిభ



కొత్తపల్లి, మార్చి 31 (మనం న్యూస్)ః ప్రముఖ పోటీ పరీక్షల సంస్థ డాక్టర్ కెవి.రావు సైంటిఫిక్ సొసైటి ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో అల్ఫోర్స్ పాఠశాల విద్యార్థిని జి.లాస్యశ్రీ అత్యుత్తమ ప్రదర్శన చూపి, రన్నరప్‌గా నిలిచింది. 10వ తరగతి విద్యార్థులకు రూపొందించిన 'ఫ్రాక్టల్స్' జాతీయ స్థాయిలో మన్ననలను పొందడమే కాకుండా జాతీయ స్థాయి మొదటి రనరప్‌తో పాటు నగదు బహుమతిని కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ఏర్పాటు చేసిన విద్యార్థిని అభినందన సభకు ముఖ్య అతిథిగా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి హాజరై లాస్యశ్రీని ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఉత్తేజభరితంగా కొనసాగిన పోటీల్లో తమ పాఠశాల విద్యార్థిని ప్రదర్శించిన నమూన తెలంగాణ రాష్ట్ర కీర్తిపతాకాన్ని రెపరెపలాడించిందన్నారు.విద్యార్థులకు గణిత శాస్త్రం కీలకమైందని, పలు పోటీ పరీక్షల్లో విజయం సాధించేదుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. గణిత శాస్త్రాన్ని ఆకళింపు చేసుకుంటే ఘనవిజయాలను సొంతం చేసుకోవచ్చన్నారు. తమ విద్యాసంస్థల్లోని విద్యార్థుల అభిలాషకు అనుగుణంగా వివిధ సబ్జెక్టుల్లో నిష్ణాతులైన బోధకులచే శిక్షణనిస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలోనే ప్రతి రంగంలో తమ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు విజయకేతనం ఎగురవేస్తున్నారని సంతోషం వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ

శంకరపట్నం, మార్చి 31 (మనం న్యూస్)ః శంకరపట్నం లోని కేశవపట్నం ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ పెరుక రాయమల్లు, పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్‌లు,0 పెన్నులను శుక్రవారం పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చిట్ట జ్యోతి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంట మహిపాల్, ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయబృందం, విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు




హుజురాబాద్ టౌన్, మార్చి 31 (మనం న్యూస్)ః హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వూరుగొండ సత్యప్రసాద్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన సైబర్ అంబాసిడర్ ప్లాట్ ఫామ్ సమావేశం సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులకు సైబర్ క్రైమ్, హ్యాకింగ్ విషయాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన పట్టణ ఎస్సై రాజన్న విద్యార్థిని, విద్యార్థులకు సైబర్ నేరాల గురించి వివరించారు. సైబర్ సమస్యలు వస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు, విపత్కర పరిస్థితుల్లో భద్రత కొరకు 100 కు కాల్ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా సైబర్ అంబాసిడర్ ప్లాట్ ఫామ్ మెంటర్స్ గా బుక్క నాగమణి, జక్కు కృష్ణమూర్తి, అంబాసిడర్ సభ్యులుగా తస్మీరా ఖానం, గుడికందుల శ్రీ విద్య, జమీర్, ప్రతాప సాయియశ్వంత్ అనే విద్యార్థులను నియమించారు. ఈ కార్యక్రమంలో బ్లూ కోల్ట్ సిబ్బంది షౌకత్, హెడ్ కానిస్టేబుల్ ఓదెలు, పాఠశాల ఉపాధ్యాయులు జూపెల్లి జగదీశ్వర్ రావు, జతనం వెంకట నర్సయ్య, సంగోజు సత్యనారాయణ చారి, కముటం రవీందర్, కరుణాకర్ రెడ్డి, చెవుల జయప్రద, కోట మాధురి, భాగ్య, లావణ్య, శ్రీదేవి, ఖాజా ముస్తాఖ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ప్రభుత్వం న్యాయ, పార్లమెంటు వ్యవస్థలను అణిచివేస్తోంది

### మోదీ, అదానీ మధ్య ఆర్థిక సంబంధాలపై ప్రశ్నించినందుకే రాహుల్ పై వేటు

### ఎఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్




కరీంనగర్, మార్చి 31 (మనం న్యూస్)ః కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం న్యాయ వ్యసస్థ, పార్లమెంటు వ్యవస్థలను అణిచివేస్తూ ప్రజాస్వామ్య విలువలను మంటగలుపుతోందని ఎఐసిసి కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే ఎ.సంపత్ కుమార్ ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోడీ, అదానీల మధ్య ఉన్న ఆర్థిక సంబంధాలపై ప్రశ్నించినందుకే ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేశారన్నారు. శుక్రవారం కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దాదాపు తొమ్మిదేళ్ల బిజెపి పాలనలో అటు న్యాయవ్యవస్థ, ఇటు పార్లమెంటు వ్యవస్థను వారి స్వార్థ, రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటున్నారు. పార్లమెంటు విధానాలను, న్యాయ వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ అదానీని కాపాడడమే లక్ష్యంగా మోడీ ప్రభుత్వం కుట్రలు పన్నుతోందన్నారు. అదానీకి ఆర్థిక వనరులను కల్పించేందు కోసం భారతదేశ విశిష్టతను, ప్రాముఖ్యతను, రాజ్యాంగ వ్యవస్థను, న్యాయవ్యవస్థను తుంగలో తొక్కుతున్నారని ఆయన ఆరోపించారు. అదానీ వ్యవహారాన్ని పార్లమెంట్ సాక్షిగా ప్రశ్నించిన ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్‌కార్గే ప్రసంగాన్ని, గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న నాటి నుండి నరేంద్ర మోడీకి అదానీకి మధ్య ఉన్న సాన్నిహిత్యాన్ని ఆర్థిక, వ్యాపార వాణిజ్య సంబంధాలను ఫొటోలు, వీడియో క్లిప్పింగ్ లతో సహా బయటపెట్టిన రాహుల్ గాంధీ ప్రసంగాన్ని పార్లమెంటు రికార్డుల్లో లేకుండా చేశారన్నారు. రాహుల్ గాంధీ గారు ప్రశ్నించిన 23 వేల కోట్ల రూపాయల ఆదాని పెట్టుబడిలపై జాయింట్ పార్లమెంటరీ యాక్షన్ కమిటీ వేసి బిజెపి ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సంపత్‌కుమార్ సవాల్ విసిరారు. ఎన్ని కుట్రలు పన్నినా బిజెపి ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ఆగదని ఈ దేశానికి దేశ ప్రజలకు జరుగుతున్న అన్యాయం పై పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి నియోజకవర్గం ఇంచార్జ్ మేడిపల్లి సత్యం, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, నాయకులు వైద్యుల అంజన్ కుమార్, సమద్ నవాబ్, ఎండి.తాజ్, పత్తి కృష్ణారెడ్డి, వెన్న రాజమల్లయ్య, మడుపు మోహన్, మల్యాల సుజిత్ కుమార్, లింగంపల్లి బాబు, కుర్ర పోచయ్య, సయ్యద్, అఖిల్, నాగి శేఖర్, గడ్డం విలాస్ రెడ్డి, కాడే శంకర్, బొబ్బిలి విక్టర్, కొరివి అరుణ్ కుమార్, పొన్నం మధు, కంది తిరుపతిరెడ్డి, పురుమళ్ళ మనోహర్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, బాలబద్రి శంకర్, శ్యామ్ సుందర్, ఎర్ర శ్రీనివాస్, నెల్లి నరేష్, కంకణాల అనిల్ కుమార్‌గుప్తా, మామిడి సత్యనారాయణ రెడ్డి, షబానా మహమ్మద్, జీడి రమేష్, సలీముద్దీన్, ఎస్‌డి.అజ్మత్, బత్తిని చంద్రయ్య గౌడ్, రాజ్ కుమార్, నదీమ్, ఆశిక్ పాషా, హనీఫ్, నాగుల సతీష్, ముక్క భాస్కర్, ముల్కల కవిత, పరదాల లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీలో బీజోన్‌స్థాయి క్రికెట్ టోర్నమెంట్

రామగిరి,మార్చి 31 మనం న్యూస్ : జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ పరిధిలోని బీజోన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రారంభమైంది.ఫిజికల్ డైరెక్టర్ పింగిలి కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల వైస్ ప్రిన్సిపాల చెరుకు శ్రీధర్‌రెడ్డి హాజరై టోర్నమెంట్ను ప్రారంభించారు. పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులను వైస్ ప్రిన్సిపాల్ పేరుపేరునా పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తితో ఆడాలని గెలుపోటములు సహజమన్నారు. కళాశాలకు చెందిన సీనియర్ క్రికెటర్లు ఆర్థిక సహాయంతో ప్రస్తుతం కళాశాలకు చెందిన క్రికెటర్లు వ్యయ ప్రయాస టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. టోర్నమెంట్లో 13 టీములు పాల్గొంటున్నాయని,ఫైనల్ 3న జరుగుతుందని కృష్ణారెడ్డి తెలిపారు. ఉదయం జరిగిన మ్యాచ్లో కరీంనగర్ కరీంనగర్ కు చెందిన శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల జట్టు నర్సంపేటకు చెందిన బాలాజీ ఇంజనీరింగ్ కళాశాలపై గెల్పొందగా సాయిరాంకు మన్ ఆఫ్ మ్యాచ్ దక్కిందని,మరో మ్యాచ్లో కొండగట్టు జేఎన్టీయూ కళాశాల జట్టు ఖమ్మం కు చెందిన బొమ్మ ఇంజనీరింగ్ కళాశాలపై గెలుపొందింది. మధ్యాహ్నం జరిగిన మ్యాచ్లో వరంగల్‌కు చెందిన వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల జట్టు పాల్వంచకు చెందిన కేఎల్ ఆర్ ఇంజనీరింగ్ కళాశాలపై నెగ్గగా మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ఆజయ్‌కి దక్కినది. ఈ కార్యక్రమంలో ఓసిపి- 2 ప్రాజెక్టు రక్షణాధికారి ఆసిఫ్,అడిషనల్ మేనేజర్ శంకర్ హాజరై మ్యాచ్ ఆఫ్ ది మ్యాచ్‌లు అందజేశారు. టోర్నమెంట్ లో ఖమ్మం,వరంగల్,కరీంనగర్ కు చెందిన ఇంజనీరింగ్ కళాశాలలు పాల్గొన్నారు.



## కన్నవారి కలలకు సాకారం చేకూర్చాలే

### - భయం లేకుండా ధైర్యంతో పరీక్షలు రాయండి

### - రామగిరి వైస్ ఎంపీపీ కాపురబోయిన శ్రీదేవి భాస్కర్

రామగిరి,మార్చి 31 మనం న్యూస్ : పదోతరగతి పరీక్షల్లో 10 బిసి సాధించాలని రామగిరి వైస్ ఎంపీపీ కాపురబోయిన శ్రీదేవి భాస్కర్ ఆకాంక్షించారు. శుక్రవారం రామగిరి మండలం నాగేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకుచెందిన పదోతరగతి విద్యార్థులకు హాల్ టికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదోతరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఎలాంటి భయం లేకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలని ఆమె విద్యార్థులకు సూచించారు. పదోతరగతి పరీక్షా ఫలితాలే మన భవిష్యత్‌కు బంగారు బాటలు వేస్తామని, ఫస్ట్ ర్యాంకు లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగాలన్నారు. ఎంతో కష్టపడి మనల్నిచదివించే కన్నవారి కలలను సాకారం చేకూర్చాల్సిన బాధ్యత మనపై ఉందని,విద్యార్థులు మంచిగా పరీక్షలు రాసి పాఠశాలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం గిరిధర్‌రెడ్డి,సీఆర్పీ మమత,విద్యా కమిటీ చైర్మన్ జంగిటి సంధ్యతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## అవార్డు అందుకున్న సర్పంచ్‌లను అభినందించిన కేటీఆర్

రామగిరి,మార్చి 31 మనం న్యూస్ : పెద్దపల్లి జిల్లా పలు గ్రామ పంచాయతీలలో జాతీయస్థాయిలో జిల్లాస్థాయి అవార్డు లు అందుకున్న సర్పంచ్ లను శుక్రవారం రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు,కార్మికశాఖ మంత్రి చాంకూర,మల్లారెడ్డి,పెద్దపల్లి జిల్లా చైర్మన్ పుట్ట మధుకర్‌లు అభినిందించారు. హైదరాబాద్‌లోని రాజేందర్ నగర్‌లోని అగ్రికల్చర్ యూనివర్సిటీ ఆడిటోరియంలో జాతీయస్థాయి అవార్డు ఉత్సవంలో వారు పాల్గొన్నారు. సర్పంచ్‌లు పల్లె ప్రతిమ పీవీరావు (రత్నాపూర్) కొండవేన ఓదెలు(నాగేపల్లి),బొల్లపల్లి శంకర్(జూలపల్లి),బూడిద మల్లేష్ (నాగారం),తాటికొండ శంకర్(సిద్దపల్లె),లను అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ అధ్యక్షుడు పిన్నింటి కిషన్‌రెడ్డి,గద్దల శంకర్,తన్నీరు ప్రదీప్,తాండ్ర ప్రశాంత్,వేగోలపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## టిఎస్పిఎస్సీ పేపర్ లీకేజీలపై సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలి

### ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు రవి




సిరిసిల్ల టౌన్, మార్చి 31 (మనం న్యూస్): తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ లో పేపర్ లీకేజీ వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ రవి డిమాండ్ చేశారు. శుక్రవారం ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మంద అనిల్ కుమార్ అధ్యక్షతన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన రవి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడి నాటి నుంచి నిరుద్యోగుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందన్నారు. ఉద్యోగాల కోసం ఎదురుచూస్తోన్న యువతకు పేపర్ లీకేజీ సంఘటనలు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి పేపర్ లీకేజీకి బాధ్యులైన వారందరిపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్, ఉపాధ్యక్షులు మనోజ్ కుమార్, జిల్లా నాయకులు సాయి, నర్సింహులు, నేహా, రాకేష్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక
కావలెను

'మనం' తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

కావలసిన ప్రాంతాలు :

కరీంనగర్ జిల్లా : కరీంనగర్ క్రైమ్, గంగాధర, గన్నేరువరం, మానకొండూర్ రూరల్.
జగిత్యాల జిల్లా : జగిత్యాల టౌన్, జగిత్యాల రూరల్, ఎడ్యూకేషన్, దరూర్ క్యాంపు, మేడిపల్లి, ఇబ్రహీంపట్నం, కథలాపూర్, సారంగాపూర్, గొల్లపల్లి, మల్యాల, ఎండపల్లి,
రాజన్న సిరిసిల్ల జిల్లా : సిరిసిల్ల క్రైమ్, సిరిసిల్ల ఆర్.సి., రుద్రంగి, చందుర్తి, వేములవాడ టౌన్, వేములవాడ రూరల్, వేములవాడ ఆర్.సి., ముస్తాబాద్.
పెద్దపల్లి జిల్లా : పెద్దపల్లి / ఆర్.సి., టౌన్, రూరల్, రామగుండం, కోల్‌సిటి, జూలపల్లి, ఓదెల, పాలకుర్తి, అంతర్గాం, 8ఇన్ క్లైయిన్ కాలని, బసంత్‌నగర్.

మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక
ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
ఇ.నెం. 1-6-169, మమత థియేటర్ ప్రక్కన, కలెక్టరేట్ రోడ్, భగత్‌నగర్, కరీంనగర్.

కె. తిరుపతి రెడ్డి
బ్యూరో ఇంచార్జ్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా
సెల్ : 83339 98076